నాలుగు పేజీలు ఐ.ఆ. 0—1—0

గోలకొండ పత్రిక

తెలంగాణము నుండి వెలువడు ఏకైక జాతీయ దినపత్రిక

హైదరాబాద్ 24-5-55 మంగళవారం

గోలకొండపత్రిక
సంవత్సరి చందా ఐ.ఆ. రు. 25—0—0
ఆరుమాసముల చందా „ 13—0—0
మూడు మాసముల „ 6—12—0
మూడు మాసములకు తక్కువ చందా తీసికొనబడదు
మే నేజరు
గోలకొండ పత్రిక.

స్థాపితము 1925 రిజిష్టర్డ్ H నెం. 45 | సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఎ. | సంపుటము 8 సంచిక 117

దేశంలో పాదరక్షల వాడకం

లండన్, మే 23

తమదేశపు మొత్తం జనాభాలో పాదరక్షలు ఉపయోగించేవారు 25 వ భాగము మాత్రమేనని అంచనా వేయబడినది

యు పి ప్రభుత్వ ప్లానింగ్ రీసర్చ్, యాక్షన్ ఇన్‌స్టిట్యూట్ ఎత్తాదికి తునిసి ఒక్కంటికి ఇంగ్లండు అమెరికాలో మూడుజతలు ఉపయోగించబడుతవని తెలుపుతున్నది

యు పి లో అన్ని రాష్ట్రములకన్నా పాదరక్షల ఉపయోగించేవారి సంఖ్య తక్కువ అట

యు పి ఐ

గోవాపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరియైనది

గోవా పరిష్కారానికి పోలీసుచర్య తప్పు మార్గాంతరం లేదు

నెహ్రూ ఈచర్య తీసుకొనేందుకై దేశవ్యాప్త సత్యాగ్రహం అవసరమని సేనాపతి బాపట్

బెల్గాం, మే 23

"గోవా సమస్యా పరిష్కారానికి పోలీసుచర్యతప్ప మార్గాంతరంలేదు ప్రధాని నెహ్రూ ఈచర్య తీసుకొనేందుకు దేశవ్యాప్తంగా ఒక అనుబంధ సత్యాగ్రహోద్యమం జరుపవలం అవసరం" అని శ్రీ సేనాపతి బాపట్ గత సాయంత్రం కార్వార్ నుండి ఇక్కడికి రాగానే తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

గోవా సమస్యపై సంప్రతింపులకే విముఖతను చూపిస్తున్న పోర్చుగీసు ప్రభుత్వ ప్రవర్తనను మార్చి కాంగ్రెస్ లో నిర్ణయించినట్లు కలోనియలిజాన్ని రూపుమాపాలంటే పోలీసుచర్య కాక మరే విధానం ఉపయోగకరమైనదో నా కర్థం కావడంలేదని శ్రీ బాపట్ పేర్కొన్నారు నెహ్రూ ప్రభుత్వం సహకరిస్తుందనే ఆశతోనే గోవావిజలు ఉద్యమం ప్రారంభించారు నెహ్రూ కూడా కొంత ఆశపెట్టారు ఇప్పుడు ఆయన ఆ ఆశను ఫలింపజేస్తారో లేదా శోకమే చేయజాలనని చేతులు వ్రేలాడవేస్తారో తేలాల్సిఉంది గోవా కావాలంటే పోట్లాడి గెలిచి తీసుకొండి అని పాలాజార్ చాలెంజిచేస్తున్నాడు కాబట్టి పరిస్థితి అర్థంచేసుకొని ఆ చాలెంజిని ఎదుర్కోవల్సే ఉంటుంది అని శ్రీ బాపట్ ఉద్ఘాటించారు

శ్రీ బాపట్ పోర్చుగీసు పోలీసుల అమానుష హింసాకాండకు గురై తిరిగి వచ్చిన వీరోచిత సత్యాగ్రహి అయిన ఎల్లప్పుడూ తనవద్ద ఉంచుకొనే చేతి కర్ర మాత్రం సత్యాగ్రహంలో పాల్గొనేముందు సరిహద్దులోనే వదలివేశారు- ఆక్రమణే తనమీద పోర్చుగీసు పోలీసులు ఉపయోగించే అవకాశం లేకుండా కావాలనిచేసినట్లు బాపట్ నిన్న తెలిపారు ఆయన ఇంకా ఉత్సాహంగానే ఉన్నారు ఆయన వయస్సు 75 దాటాపు 3 వేలమంది పోర్చుగీసు దౌర్జన్యాలకు గురౌతున్నారని ఆయన నిన్న తెలిపారు

"సత్యాగ్రహంవల్లనేమాత్రంలాభించదు గోవామీద పోలీసుచర్య జరిపి నప్పటికీ యే దేశమూ దానికి సాయపడదు పాకిస్థాన్ మాత్రం పోర్చుగల్ పంక చేరవచ్చునేమో పాలాజార్ భూదగ్ధవిధానాన్నయినా అవలంబించి గోవాను వదలివ్వండి తిరిగి దాన్ని పునర్నిర్మించుకోడం మనచేతిలోనిది" అని శ్రీ బాపట్ అన్నారు

శ్రీ బాపట్ నిన్న బొంబాయి చౌపాటీలో జరిగిన బ్రహ్మాండమైన ర్యాలీకి హాజరు కావలసిఉండెను గాని అయన ఆరోగ్యం సరిగా లేనందున బెల్‌గాంలోనే ఉండిపోయారు

బొంబాయి ర్యాలీ విశేషాలు

చౌపాటీలో అఖిలపక్ష పార్లమెంటరీ గోవానమితి ఆధ్వర్యాన ఏర్పాటయిన ర్యాలీకి నిన్న 50 వేల మంది ప్రజలు హాజరయ్యారు ఫ్రాంక్ అంథోనీ ర్యాలీకి అధ్యక్షతవహించారు ఇందులో ప్రసంగించిన వివిధ రాజకీయ పక్షాల నాయకులందరూ కూడా గోవాపై పోలీసుచర్య జరపాలనే కోరారు-

నిర్లక్ష్యంవల్లనే ఈగతి ఏర్పడింది

ఆచార్య కృపలానీ కత్తిక్షణమే గోవాసమస్య పరిష్కరింపబడకపోతే అది మరింత క్లిష్టం కాగలదని హెచ్చరించారు 8 సంవత్సరాలు నిర్లక్ష్యంచేసి గోవాస్థితిని యీ గతికి తెచ్చారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు 1947లో స్వాతంత్ర్యం సంపాదించినప్పుడే పోర్చుగీసు ప్రభుత్వానికి 24 గంటల నోటీసు ఇచ్చిఉండవలసిందంటూ ఆచార్యకృపలానీ గోవా సమస్య హైదరాబాద్ సమస్య ఇతర భారతీయ సంస్థానాల సమస్యవలె పరిష్కారం కావింపబడాలని అభిప్రాయం వెల్లడించారు మన ప్రభుత్వం ప్రపంచోద్ధరణకు పూనుకుంటున్నది ప్రపంచ సమస్యల్లో శ్రద్ధమాపగల మన ప్రభుత్వం మన సమస్యలను సరిగా గ్రహించలేకపోతున్నది దూరదర్శి ఓతో దూరాలమన్న విస్తృతులను చూడగలిగినా దగ్గరవస్తువులను చూడజాలని మీడపాను పరిస్థితివలె మన్నది మన ప్రశక్తి తలుచుకుంటే ఒక్కభుదెబ్బతో పోర్చుగీసు ప్రభుత్వాన్ని నిష్క్రమింపజేయగలం అని శ్రీ కృపలానీ తమ ఉపన్యాసంలో తెలిపారు

గోవా విముక్తికి బొంబాయి ప్రజలు సర్వవిధాల సహాయపడగలరని బొంబాయి మేయర్ శ్రీ ఎస్ కె పుష్పాల హామీ ఇచ్చారు

విష పడిసెముకు క్రొత్త మందు

న్యూయార్క్, మే 23

రాక్‌ఫెల్లర్ వైద్య పరిశోధనా సంస్థ ఆసుపత్రికి చెందిన డా॥ బిగోర్ టామ్ ఇన్‌ఫ్లూయంజా అనబడే విష పడిసెమును నివారించడానికి సూతన మందు కనిపెట్టారు

ప్రస్తుతము ఈ విష పడిసెము వస్తే డాక్టర్లు ఎక్కువగా ఏమీ చేయలేక పోతున్నారు

డి ఎన్ ఎ అనే రసాయనముతో ఈ రోగ క్రిమిని ఎదుర్కొనవచ్చునని డా॥ టామ్ పేర్కొన్నాడు (రాయిటర్)

స్త్రీల పరిపాలన

అంతమొందించ పురుషుల విఫల యత్నం

లండన్, మే 23

గత ఆరు సంవత్సరాలుగా స్త్రీలు వార్డ్విక్షైరులోని బిషప్ ఇచ్చింగ్టన్ కౌన్సిల్‌లో మెజారిటీలో ఉంటూ వచ్చారు

ఈ సంవత్సరం ఈ ప్రాంతంలోని పురుషులు ఆడ ప్రభుత్వాన్ని అంతమొందించాలని నిర్ణయించుకొన్నారు- కాని తిరిగి ఓటర్లు స్త్రీలనే మెజారిటీగా ఎన్నుకొన్నారు

చిన్న పరిశ్రమల అభివృద్ధి

న్యూఢిల్లీ, మే 23

చిన్న మరియు గ్రామ పరిశ్రమల అభివృద్ధికొరకు కేంద్రప్రభుత్వం నుండి హయిద్రాబాదుకు మరో రు 2,22,850 అప్పుగా అభించినది ఈ మొత్తం పారిశ్రామిక పట్టం లేక యితర రిజర్వేషన్‌లకు రాష్ట్రసహాయం క్రింద కుటీర మరియు చిన్న స్కేలు పరిశ్రమలకు ఈమొత్తం వినియోగించబడుతుంది

హైదరాబాదుకు రు 2,50,000, పశ్చిమ బెంగాల్‌కు రు 200,000, మధ్యప్రదేశ్‌కు రు 1,75,000 పంజాబ్‌కు రు 150,000 ఆంధ్రకు రు 1,00,000, కాశ్మీరు జమ్మూకు రు 50,000 ఈ విధంగా అభించినవి

ఉత్తర ప్రదేశ్‌కు రు 1, 77,000 అప్పు రు 61,000 గ్రాంటులభించినది

ఇది 21 అగ్గిపెట్టెల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికిగాను అలహాబాదు వద్దగల పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్‌కు యివ్వబడుతుంది వారా వద్ద చిన్న స్కేలు ఇంజనీరింగు పరిశ్రమ అభివృద్ధికి 1954 సెప్టెంబర్‌లో మంజూరిచేసిన రు 1 89, 938ల గ్రాంటులో మిగిలిన మొత్తాన్ని ప్రస్తుతఆర్థిక సంవత్సరములో ఉపయోగించుకొనవచ్చునని పశ్చిమబెంగాల్‌కు అధికారమివ్వబడింది

ప్రేమికుల ఆత్మహత్య

నాగపూర్, మే 23

ప్రేమించుకొన్న యువతీయువకులిరువురూ జామ్నూచెరువులో పడి శాశ్వత శాంతిని పొందారు వీరిద్దరూ భగ్న హృదయులు

ఒకమంగలి కొడుకు దేవీదయాల్, ఇంటివద్దనుండి కూతురు కమల ప్రేమించుకొన్నారు వీరికి వివాహం పొసగలేదు మరొకరితో వీరికి సంబంధాలు నిశ్చయింపబడటంవల్ల శాశ్వత కలయికకై చెరువులో దూకి ఆత్మహత్య చేసుకొన్నారు

యు పి ఐ

ముఖ్యమంత్రితో డా సురేశ్‌చంద్ర చర్చలు

హైదరాబాద్, మే 23

ఔరంగాబాద్ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు ఎన్నికైన డా॥ సురేశ్‌చంద్ర నిన్న ఉదయం ముఖ్యమంత్రి డా॥ రామకృష్ణరావుగారిని కలిసి ఔరంగాబాద్ అభివృద్ధి దాని చరిత్రాత్మక ప్రాధాన్యం దృష్ట్యా అవసరమని అందుకై కేంద్ర డిప్యూటీ రవాణామంత్రి ఓ వి అలగేశన్ అధ్యక్షతన ఏర్పాటైన కేంద్ర టూరిస్టు ట్రాఫిక్ సలహాసంఘం అజంతా, ఎల్లోరాలకు పోయేవారి సౌకర్యార్థం, కలిపెట్టిన కార్యక్రమాలకత్తిక్షణం కార్యరూపానికి తెచ్చేట్లు శ్రద్ధ వహించాలని కోరారు, అందుకు ముఖ్యమంత్రి కేంద్రాన్ని కదుపవలసిందిగా ఆయన సూచించారు కేంద్ర టూరిస్టు ట్రాఫిక్ సలహా సంఘంలో డా॥ సురేశ్‌చంద్రకూడా ఒకసభ్యుడు

తర్వాత అయన బోధన్‌పంచదార ఫ్యాక్టరీ జాతీయీకరణాన్ని గూర్చి మాట్లాడారు ఇటీవల ఢిల్లీలో పార్లమెంటుసభ్యుల కొందరు- డా॥ సురేంద్ర మోహనఘోష్ (బెంగాల్) నహా- సమావేశమై బోధన్ ఫ్యాక్టరీ సమస్యఆలోచించారట ముఖ్యమంత్రి డా॥ సురేశ్‌చంద్ర చెప్పినదంతా విని అన్నివిషయాలూ సమగ్రంగా ఆలోచించినతర్వాత ఫ్యాక్టరీ జాతీయీకరణం సంగతి చూస్తానన్నారు

బోధన్ ఫ్యాక్టరీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడైన డా॥ సురేశ్‌చంద్ర త్వరలో బోధన్‌కు వెళ్ళి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్‌తోను రాష్ట్ర ఆర్థిక మంత్రితోను సమాలోచించగలరు

ఔరంగాబాద్ మాస్టర్ ప్లాన్‌విషయంకూడా ఆయన ముఖ్యమంత్రితో మాట్లాడారు ఎన్ ఇ ఎస్ బ్లాక్ మాత్రమేకాక ఔరంగాబాద్ జిల్లాకు కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకును మంజూరు చేయవలసిందిగా కూడా ఆయన అభ్యర్థించారు

డా॥ సురేశ్‌చంద్ర జర్మనీలో ఐ ఎన్ వి ఉద్యోగులు పారంభకుల్లో ఒకరు కాబట్టి 15 వేల మందిగాగల ఐ ఎన్ వి వారిపునరావాసానికై ప్రభుత్వాధికారులతో సమాలోచించడానికి కలకత్తాకు ఇటీవల ఢిల్లీలో యిందుకొరకే ఎర్పాటైన కమిటీకి డా॥ సురేశ్‌చంద అధ్యక్షుడుగా ఎన్నికయ్యారుకూడా ఐ ఎన్ వి వారి తరపున ఒక మెమొరాండం కేంద్రరక్షణమంత్రికి ఇవ్వబడింది రక్షామంత్రి తిరిగి వచ్చిన తర్వాత ప్రధాని నెహ్రూను తర్వాత రాష్ట్రపతిని, కాంగ్రెస్ అధ్యక్షుని కూడా వీరు కలిసి మాట్లాడుతారు

(ఎ ఎన్ ఎస్)

ప్రధాని స్పష్టీకరణ

కొత్తఢిల్లీ, మే 23

గోవానమస్యవల్ల భారతప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం సరియైనదేనని, దీనివల్ల ఈ సమస్య ఇంకా పరిష్కృతంకానున్నా తగు ఫలితాలు కాన్పిస్తున్నవని ప్రధాని పండిట్ నెహ్రూ తెలిపారు

అఖిలభారత హిందూ మహాసభ ఉపాధ్యక్షుడు డా॥ ఎన్ బి ఖేర్ ఎం పి గోవావిషయమై ప్రవాసిన బహిరంకలేఖకు ప్రధాని నెహ్రూ సమాధానమిస్తూ పై అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

నెహ్రూ వ్రాసిన లేఖ ఈ విధంగా ఉన్నది

"గోవాసమస్య పట్ల మేము కొంతకాలం గమనిస్తూ వచ్చాము ఇటీవల సంఘటనలో ఆందోళన కలిగించేదిగా ఉన్నది కాని గోవాలో కొంతమంది పోలీసువారు లేక పోర్చుగీస్ అధికారులు అక్రమంగా వ్యవహరించడం మన దేశానికి అవమానకరంగా మేము భావించుట లేదు ఇట్టి కొందరి చెడుప్రవర్తనవల్ల భారతదేశపు గౌరవప్రతిష్ఠలకూ భంగంకలుగుతుందని కాని భారతదేశం అవమానింపబడినదని కాని మేము అనుకోము ఈ సమయానికి అవసరమయిన అర్థవంతమైనచర్య తీసుకోగలము గొప్పదైన మనదేశం ఇట్టి సంఘటనలకు ప్రాధాన్యమిచ్చి అర్థరహితమైన చర్యలకు దిగుట సరికాదు"

గోవాపట్ల మన వైఖరి అనుసరిస్తున్న విధానాన్ని గూర్చి మీరు వెల్లడించిన అభిప్రాయాలతో నేను ఏకీభవించలేను. మనం అనుసరిస్తున్న విధానంసరియైనదని అది ఈ సమస్యను అప్పుడేపరిష్కరించలేకపోయినా తగు ఫలితాలు ఇస్తున్నదని నేను తలుస్తున్నాను మనం ఉద్దేశిస్తున్న ఆశయానికి ఇది చేరుకోగలదనే నా తలంపు

త్వరితంగా చర్య తీసుకోవాలి

ప్రజా సోషలిస్టు ప్రముఖ నాయకులలో ఒకరగు ఆచార్య కె టి కృపలానీ ఎం పి పూనాలో పత్రికాగోష్ఠిలో నేటి సాయంత్రం భారతప్రభుత్వం త్వరగాచర్యతీసుకొని తనమన్యను శాశ్వతంగా పరిష్కరించి వేయాలని అన్నారు

గోవాపై యుద్ధాన్ని ప్రకటించమని శాంతి అనడంలేదని అంతవరకు రాకుండానే ఈలోగా తీసుకొనవలసిన చర్యలు ఇంకాకలవని వీరు అభిప్రాయపడినారు పోర్చుగీస్ అధికారులు గోవా స్వాతంత్ర్య సమస్యపై చెవికెక్కిట్టుట లేదని వారు త్రోవకు వచ్చేలా చేయుటకు మనం ఇంకా కొంత ముందుకు పోవలసి ఉన్నదని కృపలానీ అన్నారు పోర్చుగీస్ అధికారులతో రాయబార సంబంధాలు పూర్తిగా త్రెంపివేసుకొనడం భారతదేశంలోని పోర్చుగీస్ ప్రాంతాలపై ఆర్థికఆంక్షల విధించడం మొదలగునవి ఉన్నవని ప్రభుత్వం ఈ సమస్యపై తనచర్య తీసుకొనక పోయిన ప్రజలు ముందుకు రాగలరని ఉద్ఘాటించారు వీరు

పాక్ రాజ్యాంగ సమావేశం

ఎన్నికల నియమాలు సిద్ధం

కరాచి, మే 23

క్రొత్త రాజ్యాంగ సమావేశం ఎన్నికలకై పాక్ మంత్రివర్గం నియమాలను నిర్ధారణ చేసింది వాటిపై గవర్నర్ జనరల్ ఆమోదం కైకొనేందుకు పాక్ న్యాయ మంత్రి సుహ్రావర్దీ రేపు బయలుదేరి వారిచ్ వెళ్ళుతాడు

రాజ్యాంగ సమావేశానికై క్రొత్త ఆర్డినెన్సు కూడా సిద్ధంగా ఉంది ఎన్నికల నియమాలను గవర్నర్ జనరల్ ఆమోదించిన తర్వాత వారం రోజుల్లో యీ ఆర్డినెన్స్ అమల్లోకి తేబడుతుంది

జులై మొదటివారంలో రాజ్యాంగ రచనా సమావేశం మురీలో జరుగుతుంది (యు పి- ఐ)

మైసూరు రాష్ట్రములో జోరువానలు

అధికంగా జరిగిన నష్టాలు

బెంగుళూరు, మే 23

మైసూరు రాష్ట్రంలో గత నాల్గు రోజులుగా కురిసిన జోరువానలవల్ల రవాణా సౌకర్యాలు, కమ్యూనికేషన్లు దెబ్బతిన్నాయి చిత్తల్‌దుర్గంలో 7 అంగుళాలు, షిమోగాలో 4 అంగుళాల వర్షం ఒకరోజులో కురిసింది ఈ వర్షాల మూలంగా భద్రావతి నీటిమట్టం 12 అడుగులు పెరిగింది షిమోగా రోడ్‌మీది సుతేకార్ హొల్లా వంతెన కొట్టుకుపోయింది బెల్లూరి అనే గ్రామంలో ఇళ్ళన్నీ కూలిపోయి కాలువలు తోటలు నాశనమై గడ్డివాములు కొట్టుకుపోయి దాదాపు 3 లక్షలు నష్టమైంది బెళుగూరులో వర్షాలవల్ల టెలిఫోన్ టెలిగ్రాఫ్ పద్ధతి చెడిపోయింది

పీజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ మహాసభ

హైదరాబాద్, మే 23

జూకూర్‌లో మే 29వ తేదీన జరుగవలసిన అఖిల భారత పీజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ వార్షిక సభ జూన్ 17 వ తేదీకి వాయిదా వేయబడినది. (యు-పి-ఐ)

సమాజం పిలుపును అందుకోవాలి

భూదాన ఉద్యమం సోషలిస్టు సమాజ నిర్మాణానికి భూమికవంటిదని శ్రీ జె. వి.

కరీంనగర్, మే 23

నేడు సమాజం పరివర్తనాన్ని పొందుతున్నదని గ్రహించి అందుకు అయత్నం కావలెనని హయిద్రాబాద్ పి సి సి అధ్యక్షులు జె వి నరసింగరావు గారు వన్నారంలో జరుగుచున్న కరీంనగర్ జిల్లా భూదాన సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు

కాంగ్రెస్ కార్యక్రమంలో ఈ ఉద్యమం ఒకభాగం కావాలని కాము వాంఛిస్తున్నటుల వీరు తెలుపుతూ, కాంగ్రెస్‌వాదులు ఇక్కడ చాలా మంది ఈ ఉద్యమానికి పూర్తి సమయమిచ్చి పనిచేస్తున్నారని, మనం సాధ్యమైన వ్యవస్థా నిర్మాణానికి అట్టిసమాజంలో ఉండటానికి అర్హులుగా కావాలంటే భూదాన ఉద్యమంలో పాల్గొని అందుకు వేదికను సిద్ధం చేయాలని సూచించారు "భూదాన ఉద్యమం చారిత్రాత్మకమైనది కరీంనగరం జిల్లా నల్లగొండలో ఇవ్వబడిన పిలుపును అందుకొని తన కర్తవ్యాన్ని పూర్తి చేయ లక్షణ నేను విశ్వసిస్తున్నాను" అనిఅన్నారునరసింగరావుగారు ఇంకా వీరు ఇలా తెలిపారు "అందరికి సమాన అవకాశాల ఇచ్చుటకై సోషలిస్టు వ్యవస్థా నిర్మాణం ఉద్దేశింపబడినది మనది వ్యవసాయికప్రధాన దేశం కాబట్టి భూసమస్య అతివిధానమైనది ఇతర వస్తువులవలె భూమి అమ్మబడి మన అవసరాలకు తగినంతగా ఉత్పత్తి చేయలేము పూర్వరోజుల్లో భూములు కొద్దిమంది అధీనంలోఉండేవి జనాభా పెరుగుతున్నకొద్దీ భూమి సమానప్రాతిపదికపై పెంచవలసిన అవసరత అధికమవుతున్నది భూ సమస్య హింసాపద్ధతులపై పరిష్కారాన్ని సాధింపబూడటం వాంఛింపరానిది అట్టి ప్రయత్నాలు విఫలం కాగలవు గూడుపట్టబడ్డమైనపద్ధతులద్వారా ఈ సమస్య పరిష్కరింపవచ్చును కాననాలనుకూడా చాకచక్యంతో వ్యతిరేకించే వారు తప్పించుకొనేవారు ఉన్నారు కావున ఆచార్య వినోబాభావే యొక్క ఈ మార్గ మే సర్వోత్కృష్టమైనది ప్రేమహృదయ పరివర్తనంద్వారా వినోబాభావే భూసమస్యకు శాశ్వతమైన పరిష్కార మార్గాన్ని చూపించారు భూస్వాములు తమకుగల భూములలో అరవ భాగాన్ని దానంగా ఇచ్చి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయవలెను"

పి సి సి అధ్యక్షులు స్థానిక కాంగ్రెస్ నాయకులు కొత్త పల్లి గ్రామనివారులోనే ఎదురొక్కని ఆహ్వానించారు శ్రీ నరసింగరావుగారిని ఈ రోజించారు వీరు ఇక్కడ గ్రామకమేటి కార్యాలయానికి ప్రారంభోత్సవం చేశారు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో పాల్గొన్నతర్వాత వన్నారం గ్రామానికి వెళ్ళారు ఇక్కడ వీరికి ఘనమైన స్వాగత మివ్వబడినది ఈ గ్రామపాఠశాల స్కౌట్లు వీరికి గౌరవ వందనాన్ని సమర్పించారు

కవల పిల్లల మహాసభ

ఆయిర్బాట్, మే 23

11 దేశాలనుండి సుమారు 300 మంది అంటపిల్లలు బిరోజా కవల పిల్లల మహాసభ ప్రారంభోత్సవానికి గాను హాలండులోని ఈ గ్రామానికి వచ్చారు

ఈ గ్రామంలోనే 62 మంది కవలపిల్లలున్నారు

శ్రీ గోరేపై అత్యాచారాలు

నిరసన పూర్వకంగా ఆయన నిరశన దీక్ష

బెల్గాం, మే '3

పోర్చుగీసు (కానిస్‌రాక్) జైలులో నిర్బంధింపబడిన శ్రీ ఎస్ జి గోరేపై పోలీసులు తీవ్రంగా కొట్టి అవమానకరంగా హింసిస్తున్నందున నిరసనగా ఆయన రెండుదినాలు నిరాహార దీక్ష పూనారని ఆయనతో పాటు జైలులో వుండి విడుదలైవచ్చిన శ్రీమతి ఆళాబాయి పాడ్కే తెలిపిం ఆమె శ్రీమతి గోరేపనకలిసి భర్త ఆరోగ్యంవిషయమై తెలియబరిచింది-

శ్రీ గోరేపై జరిగిన దౌర్జన్యాలను నిరసిస్తూ నాగపూర్‌లోని వివిధపార్టీల సమావేశమై తీర్మానాన్ని చేశాయి కూడా

పిర్లాంపద్ద శ్రీమతి ఆళాబాయి సత్యాగ్రహంచేసింది పోర్చుగీసు సైనికులు ఆమెను కూడా నెత్తుపక్కకేట్లు కొట్టారు రెండురోజులామె ముఖరుంకా వాచి 104 డిగ్రీల జ్వరంవచ్చింది తర్వాత ఆమెను పంజిం జైలుకుమార్చినారు- అక్కడ 200 మంది రాజకీయ ఖయిదీలున్నారని ఆమె తెలుపుతున్నది

శ్రీమతి పాడ్కే నిన్న ఇక్కడి నుండి పూనాకు వెళ్ళింది

ఇండో పాక్ ప్రజల రాకపోకలు

లాహోర్, మే 23

వచ్చిన పాకిస్థాన్‌నుండి ఆత్తారీ మీదుగా మే 1 వరకు అందిన లెక్కలమట్టి 3526 మంది పాకిస్థానీయులు భారతదేశానికి వచ్చారు అదేవ్యవధికి 1067 మంది భారతీయులు పాకిస్థాన్‌కు వెళ్ళారు

ఇదిగాక ఇండియా నుండి 3138 మంది పాకిస్థాన్‌కు తిరిగిపోవడం, 954 మంది భారతీయులు పాకిస్థాన్‌నుండి ఇండియాకు తిరిగి రావడం జరిగాయి

1953 జులైలో అత్తారీ మీదుగా మార్గం తెరువబడినప్పటినుండి 23,316 మంది పాకిస్థానీయులు ఇండియాను, 71741 మంది భారతీయులు పాకిస్థానును సందర్శించారు

ఇందోర్ రేడియో స్టేషన్

డా॥ కే స్కాలర్ ప్రారంభోత్సవం

ఇందోర్, మే 23

ఆలిండియా రేడియో ఇందోర్ కేంద్రం నిన్న సాయింత్రం షహనాయ్ వాద్యంతో ప్రసారాన్ని ప్రారంభించింది ఈ కేంద్రాన్ని కేంద్ర బ్రాడ్‌కాస్టింగ్ మంత్రి డా॥ కేస్కార్ ప్రారంభించారు ఇందోర్ కేంద్రం ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక క్రింద అభివృద్ధికి తోడుపడుతున్న బ్రాడ్‌కాస్టింగ్ స్కీముకు సంబంధించినది ఈకేంద్రం మధ్యభారత్ సంస్కృతిని ప్రతిబింబిస్తుంది సౌరాష్ట్ర, రాజస్థాన్, మధ్యభారత్‌లలో మాదిరి క్రొత్త రేడియో స్టేషన్లు స్థాపించడంతో మరే ప్రాంతమూ దేశంలో రేడియో స్టేషన్ లేకుండా మిగిలిపోదు

సోల్ ఎజంట్లు
టి. టి. క్రిష్ణమాచారి అండ్ కం.
పో బా 200, మద్రాస్
పో బా 1008, బొంబాయి
పో బా 881, కలకత్తా
పో బా 103, న్యూఢిల్లీ

శుభ్రత సం॥ జ్యేష్ఠ శు॥ తదియ
రా 7 53 ఆర్ద్రి తె 3-39
ము వ 1 3 మొదలు 2 33 వరకు
దినం 3'-14
సూ ఉ 5-28 సూ అ 6-25

పుణ్యం-వేదరికం

శ్రీ శంకరాచార్యుల వారిట్లనిరి 'చాల అదృష్టవంతుడైన పురుషుడు, పూర్వజన్మలో పుణ్యము చేసినవాడు, వేదాధ్యయనము చేసినవాడు, యోగులుండే కులములో పుట్టెదరు యోగులకులం వేదలకులం''

శంకరుడు స్వయము వేదకుటుంబంలో జన్మించాడు పుణ్యాత్ముడు శ్రీమంతుల ఇండ్లలో సైతం పుట్టవచ్చును వేదల ఇంట పుట్టనీ, ధనవంతుల ఇంట పుట్టనీ, ఎక్కడైనా బుద్ధి మంచిదిగా వుండవలెను

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 మే 24

మంగళవారము

ప్రజావైద్య కళాశాల

ప్రజా వైద్య కళాశాల (పీపుల్సు మెడికల్ కాలేజి) అను పేరుతో హైద్రాబాద్ నగరంలో నొక ప్రయివేటు వైద్యకళాశాల ప్రారంభమైనది ముఖ్యమంత్రి గారి కళాశాలనుదర్శించి ఇరువదివేల రూపాయల ప్రభుత్వ సహాయాన్ని మంజూరు చేసినట్లుతెలుస్తున్నది ప్రయివేటు వైద్య కళాశాలల స్థాపనకై హైద్రాబాద్ నగరంలో ఒకటికి మించిన సంస్థలు కృషి సలుపుచున్నట్లు వార్తలు వస్తూయున్నవి వీనినిగురించిన సరియైన వివరాలు మరియు వానిపట్ల ప్రభుత్వం మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయం అవలంబించనున్న విధానము స్పష్టంగా తెలియని కారణాన ప్రజలు మరియు విద్యార్థులు తబ్బిబ్బు పడుచున్నారు. వీటికి సంబంధించిన నిజమైన విషయాలను తెలియజేస్తూ ఒక అధికారిక ప్రభుత్వ ప్రకటన వెలువడుట అవసరం ఇట్లు వెల్వడనియెడల యీవిధంగా స్థాపితమైన వైద్యకళాశాలల వల్ల విద్యార్థులకు గాని, ప్రజలకుగాని విశ్వాసమేర్పడుట సాధ్యంకాకపోవచ్చును ప్రజా విశ్వాసమేర్పడితే తప్ప వారు ముందుకువచ్చి విరాళాలివ్వజాలరు విద్యార్థు లెక్కువ సంఖ్యలోవచ్చి అందులో చేరుటకు సాహసించరు వైద్య కళాశాలకు యితర కళాశాలలకు యెంతో భేదమున్నది అందుచే ప్రభుత్వం అధికారరీత్యా విషయాన్ని స్పష్టపరచుట అవసరం

పల్నిట్కార్ మెడికల్ స్కూలు అనుపేరుతో వైద్య డిప్లొమాకోర్సుకై శిక్షణనిచ్చే స్కూలు ప్రారంభమైనట్లు వినియుంటిమి అదే సమయంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వారు ఒక వైద్య కళాశాలను స్థాపించే అభిలాషను వెల్లడించియుండిరి అటు తరువాత పీపుల్సు మెడికల్ కాలేజీ పేరు వినవచ్చుట ప్రారంభమైంది ఇదులో నలుబదిమంది విద్యార్థులున్నట్లు చెప్పబడుచున్నది ఈ మూడూ ప్రయివేటు సంస్థలే ఇందులో యే సంస్థ యే విధంగా పని చేస్తున్నది? విశ్వవిద్యాలయ నిబంధనలు పాటింపబడి అనిగుర్తింపబడినవా లేదా? వీనిపట్ల ప్రభుత్వ వైఖరి యేమి? అన్న ప్రశ్నలకు సమాధానం లభించుట మిక్కిలి అవసరం ఈ మూడు సంస్థలవారు ఒకరిపైనొకరు కొంత దుష్ప్రచారం గావించుకొనుట కూడ జరిగింది అట్టి ప్రచారం ఎవరికీ తోడ్పడదు

హయిద్రాబాద్ స్టేటుకు ఒక్క వైద్య కళాశాల సరిపోని విషయములో యెవ్వరికిని భేదాభిప్రాయ ముండజాలదు. లేదుకూడా అయితే ప్రభుత్వమైనా ముందుకువచ్చి అవసరమైతే కొంత ప్రజాసహకారాన్నార్థించి ప్రజావసరాన్ని తీర్చుటకు ప్రయత్నించవలెను లేదా సరియైన పునాదులపై ఆధారపడి సదుద్దేశాలతో ముందుకు వస్తున్న ప్రయివేటుసంస్థకు సహాయపడవలెను ఈ విషయంలో ప్రభుత్వం సత్వర చర్యలు గైకొనుట అవసరం.

ప్రజా వైద్య కళాశాల 1954 నవంబరులో యేర్పడి 40 మంది విద్యార్థులను ఎమ్ బి బి ఎస్ డిగ్రీకై చేర్చుకొన్నది కాని సరియైన ఆస్పత్రి సదుపాయాలు లేవిది ఈ విద్యార్థుల శిక్షణ సాగజాలదు సికింద్రాబాద్ కెఇఎమ్ ఆస్పత్రిలో శిక్షణావకాశాలను కల్పించ వలెనని కళాశాలాధికారులు కోరుచున్నారు ప్రభుత్వం ఈ విషయంలో త్వరగా ఒకనిర్ణయానికి వచ్చుట అవసరం

పోర్చుగీసు దళాల భీతాహ చర్యలు

సరిహద్దుల్లోనిలిచి గాలిలోకి కాల్పులు

సావంత్‌వాడి, మే 23

మే 18న జరిగిన సత్యాగ్రహంలో పాల్గొన్నవారి నందరిని తిరిగి గోవా దాటించి పంపివేసి పోర్చుగీసు దళాలు ముమ్మందు వచ్చే సత్యాగ్రహుల దళాలను భయభ్రాంతం చేయడానికి తరచుగా నాల్గు గంటలపాటు సరిహద్దు పొడవునా నిలిది గాలిలోకి తుపాకులను కాల్పారు ఈ కాల్పుల చప్పుళ్ళు సరిహద్దులోగల గ్రామాలకు వినవచ్చాయి కాల్పులు జరపుతూ బిశోపీయ దళాలూ నీగ్రోసేనలూ సరిహద్దుల్లో కవాతు చేశాయి

అనేకమంది భారీఎత్తున అరెస్టులు జరగనున్నాయి మే 6వ తేదీనుండి ఇప్పటివరకు దాదాపు 282 మంది అరెస్టయినట్లు అజాద్ గోమంతకళ్ ద్వారా తెలుస్తున్నది

సిక్కు మత సంస్థ నుండి తారాసింగ్ రాజీనామా

అమృతసర్ మే 22

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నిన్న శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ అధ్యక్షతకు రాజీనామానిచ్చారు ఇది సిక్కుల మతాధికారసంస్థ, ఈ సంస్థ కార్యవర్గంలోని అకాలీదళ్ కార్యదర్శి జ్ఞానీకర్తార్ సింగ్‌కూడా రాజీనామా ఇచ్చారు

రజాకార్లకన్న వికృష్టంగా ప్రవర్తించారు, కమ్యూనిస్టులు

"ఏవో ఆశలు చూపి కార్యకర్తలను మోసగించి నాయకులు భోగించారు" అని 23 మంది మాజీకమ్యూనిస్టుల ప్రకటన

హైదరాబాద్, మే 22

దేశంలో మారిన పరిస్థితులను గమనించి ప్రభుత్వం ప్రజల స్థితిగతులను అభివృద్ధి కావించడానికి హృదయ పూర్వకంగా ప్రయత్నిస్తున్నందున కమ్యూనిస్టుపార్టీ యిక వృథా నినాదాలు కావించడంమాని నిర్మాణ కార్యక్రమానికి పూనుకోవలసిందిగా కోరుతూ కమ్యూనిస్టుపార్టీ మాజీ సభ్యులు 23 మంది ఒక సంయుక్త ప్రకటన కావించారు

తాము పార్టీనుండి ఎందుకు వైదొలగినదీ వివరిస్తూ వీరు కావించిననంయుక్త ప్రకటన "ఉర్దూ మిలాప్"లో ప్రచురింపబడింది ఈ ప్రకటన చేసిన వారిలో ఎం చలపతిరావు (క్రొత్తగూడెం తాలూకా సభ్యుడు) ఆర్ రంగారెడ్డి (రాచన్నపాలెం రైతునంఘ కార్యదర్శి), సైదులు (దళ నాయకుడు), జి శేషయ్య, (కామారెడ్డి దళ సభ్యుడు) మున్నగు వారున్నారు వీరంతా తెలంగాణా పోరాటంలో పాల్గొన్నవారే పోలీసుచర్య తర్వాత కమ్యూనిస్టుపార్టీ అనుసరించిన విధానంవల్ల ఆశేకమంది పార్టీ సభ్యులు వీరుకూడా జైళ్ళల్లో బ్రద్గారు వీరు విడుదలైన తర్వాత తమతోటి కామ్రేడ్లు గుణపాఠం నేర్చుకోడానికి వీలుగా తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ కావించిన సంయుక్తప్రకటనలో ఇలా ఉంది

"నల్గొండజిల్లా పరిస్థితిని తెలిపితే చాలు మొత్తం తెలంగాణ సంగతి అర్థమౌతుంది పోలీసు చర్య తర్వాత కమ్యూనిస్టులు గెరిల్లా యుద్ధం ప్రారంభించారు దీనిలో అసేకమంది అమాయకులు ఆహుతి అయ్యారు రష్యాలో వచ్చిన విప్లవమంటి విప్లవం వస్తుందనిఆశచూపి మమ్మల్ని భారత సేనలతో పోరాడుమని ఆదేశించారు కాని పోలీసుచర్య తర్వాత హైద్రాబాద్‌లో వచ్చే మార్పులను ఎవ్వరూ అప్పుడాలో చించలేదు అనేకమంది కమ్యూనిస్టులు హింసా పద్ధతిని వ్యతిరేకించారు కాని వారిని దేశద్రోహులుగా చిత్రించి వారిపైపార్టీ ఇనుపహస్తాన్ని ప్రయోగించింది తర్వాత పార్టీ అన్నిరంగాల హింసలకూ పాల్పడింది అర్ధరాత్రిపూట అమాయకులైనరైతులు చిత్రవధ చేయబడేవారు, లూటీలు జరిగాయి ఎక్కువ జీతాలిస్తాని అనుగవలసిందిగా వర్కర్లను రెచ్చగొట్టడం జరిగింది గ్రామ సాంఘిక జీవనంలో పరస్పర అవిశ్వాస బీజాలునాటబడ్డాయి కమ్యూనిస్టు విధానాన్ని జనబహిష్కరించని వారినందరినీ పోలీసు ఏజంట్లుగానో ప్రభుత్వఏజంట్లుగానో చిత్రించడం సంభవించింది సూత్రంలో చెప్పాలంటే కమ్యూనిస్టు అకృత్యాలురజాకార్లకన్నఅకృత్యాలను మించాయి తమయుద్ధం కాసిటలిస్టుల ముద్దేశించిందని కమ్యూనిస్టులు అనేవారుగాని ఇందులో పూర్తిగా దెబ్బతిన్నది పేదకిసాన్లు, కార్మికులూను ఈ హింసా పద్ధతిని అవలంబించకపోతే పెద్దతిరగబడి కమ్యూనిస్టు నాయకులను కూడా విడువలేదు స్వాతంత్ర్యోద్యమం పేరుతో కమ్యూనిస్టులు ఆడ వారిని, చిన్నపిల్లలను అపహరించుకొని పోయి పార్టీ సభ్యులుగా చేర్చుకున్నారు బంగారం, వెండి, ధనం దోచుకొని కొందరు నాయకులు వంచుకున్నారు అకౌంట్లు అడిగినప్పుడల్లా ధనముంతా యుద్ధ పరికరాలుకొనేందుకు పెట్టించబడిందనేవారు నిజానికి ఉద్యమముకోసం నాయకులు పెట్టించిందేమీ లేదు, లభించినది దొరకబట్టుకొని ఇష్టానుభోగాలనుభవించారు.

ఈ చేసిన దానికి పశ్చాత్తాపపడడం పోయి రైతునంఘం పేరుతో తిరిగి కార్యక్రమాలు సాగిస్తున్నారు వారు క్రొత్త కార్యక్రమమేమీ ఏర్పరచుకోలేదు వారు పాలసీ మార్చుకున్నదీ లేదు ఒక ఐక్య కార్యక్రమాన్ని తెల్బుకోజాలక తెలంగాణ కమ్యూనిస్టు నాయకులు నశిస్తూ మాతున్నారు చాలమంది నాయకులు పార్టీలో అధికారం సంపాదించేందుకు మురాలాడుతూ వ్యవహారాలు నడుపుకున్నారు- కొందరు ప్రముఖ నాయకులు కొసనసభ్యులై కూచున్నారు వీరు అసెంబ్లీ అలవెన్సులు పార్టీకి యివ్వడం పోయి తమ భోగాలకు ఖర్చుచేస్తున్నారు తమ నియోజక వర్గంకతి గాని వర్కర్లగతి గాని వారికక్కరలేదు చాలమంది పెద్దకమ్యూనిస్టులు తమకో తమకుటుంబాలకో ఉపయోగకరంగాఉండేటట్లు ఆస్తులు సంపాదిస్తున్నారు ప్రజాపోరాటం పేరుతో తమను ఏ విధంగా పార్టీనాయకులు వినియోగించుకొన్నదీ జైళ్ళనుండి వచ్చిన తర్వాత కార్యకర్తలు గమనించ గలిగారు. విధ్వంసకార్యక్రమాలతో కడిమేయడం నిర్మాణక్రమం చేయవలసిన సమయం ఎప్పుడిందని కమ్యూనిస్టులు గమనించాలి పోలీసుచర్య తర్వాత ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంది- జాగీర్దారీ విధానం రద్దయింది సగదు గ్రాంట్లు రద్దయ్యాయి భూసంస్కరణలు సహకార వ్యవసాయం అమల్లోకి వస్తున్నాయి అందువల్ల కమ్యూనిస్టులు వృథా నినాదాలు కావించడం మాని తప్పకు విధానాలు కట్టిపెట్టి నిర్మాణ కార్యక్రమానికి పూనుకుంటే ప్రజలు అభ్యుదయ మార్గం పట్టే అవకాశం ఉంటుంది

(ఎ ఎన్ ఎస్)

మామిడి పండ్ల ప్రదర్శనం

ఆంధ్ర, హయిద్రాబాద్ రైతులకు బహుమతులు

బొంబాయి, మే 21

అఖిల భారత మామిడిపండ్ల ప్రదర్శనంలో ఆంధ్రరాష్ట్రంలోని బాబ్బిలికి చెందిన శ్రీ ఎస్ వి సీతారామస్వామికి ప్రథమబహుమతివచ్చినది భారత వ్యవసాయ పరిశోధనా కౌన్సిల్ యేర్పాటుచేసిన ఈ ప్రదర్శనంలో ఉత్తమ రకపు మామిడి పండ్లను ప్రదర్శించిన శ్రీ సీతారామస్వామికి పెద్దు రాజప్రముఖ్ ఇచ్చినబహుమతి లభించినది

ఆంధ్రలోని వన్నంపేటకెందిన పి పి రంగనాథరావు సోదరులకు, హయిద్రాబాద్ రాష్ట్రంలోని నల్లగొండజిల్లాకు చెందిన శ్రీ కె శ్యామసుందర రెడ్డికి కూడ బహుమతులు లభించినవి

రైతులపై అత్యాచారాలు

తెలంగాణలో అడపాదడపా అసాంఘిక శక్తుల చర్యలు

హయిదరాబాద్ మే 23

తెలంగాణ ప్రాంతంలో కొన్ని సాంఘిక వ్యతిరేకశక్తులు కొందరు అమాయక రైతులపై అత్యాచారాలు జరుపుతున్నట్లు తెలియవస్తున్నది

దేవరకొండ తాలూకా చెర్కుపల్లి గ్రామంలో ఇటీవలగా మూడు ఆంధ్రీల వరిపైరు తగులపెట్టబడింది యీ పైరు రుక్మిణమ్మ అనునామెకు సంబంధించినది కొందరు ఎవరో తమ పశువులను పైరు స్మశాన మ్మహాలానికి మేపడానికోలారు దానికి ఆమె అభ్యంతరం తెలిపింది అందుకు కోపగింది వారు అసాంఘిక శక్తుల సహాయంతో మే 18న పైరుపైబడి దాన్ని తగులపెట్టారట

పోలీసు దర్యాప్తు సాగుతున్నది.

ద్వితీయ ప్రణాళికలో ఫలవృక్షాలపట్ల శ్రద్ధ

అఖిలభారతరసాలప్రదర్శనంలో డా॥ దేశముఖ్ వివరణ

బొంబాయి, మే 22

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఫలవృక్షాల పెంపుదలపట్ల శ్రద్ధచూపబడగలదనీ తోటల పెంపకానికి పరిశోధనను విరివిగా సాగింపబడగలదనీ కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ యీ సాయింత్రం అఖిలభారత రసాల పదర్శనాన్ని ప్రారంభిస్తూఅన్నారు అవ్యవస్థితమైన మధురంగా తిరోదుపు పీలయ్యే రకాలతోపాటు మామిడి తాండ్ర పరిశ్రమకూడా వీలయ్యేటట్లు రకాలను మామిడి తోటలవారు పెంచాలని ఆయన కోరారు

డా॥ దేశముఖ్ అనివార్య కారణాలవల్ల ఆకోలా వెళ్ళవలసివచ్చినందున స్వయంగా రసాల ప్రదర్శనానికి హాజరుకాలేకపోయారు ఆయన వచనాన్ని భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ ఉపాధ్యక్షులు శ్రీ కె ఆర్ దామ్లే చదివారు (యు-పి-ఐ)

కొత్తరకం ఫిల్ములు

బొంబాయి, మే 23

మనిలాల్ కాలిదాస్ అనే ఒక వ్యక్తి 35 మిల్లిమీటర్ ఫిల్ముల్ని శబ్దం లేకుండా చూపగల ఒక చేతితో తయారుచేసిన సినిమా ప్రొజక్టరును కనుగొన్నాడు ఈ ఫిల్ముల ప్రదర్శనానికి విద్యుచ్ఛక్తిగాని మానిగాని అవసరంలేదు

గోవా ఉద్యమం విజయం పొందక తప్పదు

స్వామీజీ ప్రకటన

హయిద్రాబాదు, మే 22

ఇండియా భూభాగమయిన గోవాలోని ప్రజలు ఇండియాలో లీనీకరణను వాంఛిస్తున్నారు కావున వారి కోర్కెను తీర్చవలసిందిగా పార్లమెంటుసభ్యుడు స్వామీ రామానంద తీర్థ పోర్చుగీస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఒకప్రకటన చేశారు బొంబాయిలో జరిగిన అఖిలపక్ష పార్లమెంటరీ గోవా కమిటీ సమావేశానికి హాజరుకావలసిందిగా డా॥ లంకసుందరం తనను ఆహ్వానించినందుకు తిరుగా రాజాలనీ బహుశా కలకత్తా సమావేశానికి రాగలుగుతానని తంతిమంపుతూ చేసిన ప్రకటనలో స్వామీజీ ఇలా అన్నారు

"గోవా ప్రజల విముక్తిఉద్యమం సమగ్రాకారం తరించింది దీనికి భారత దేశములోని ప్రజాస్వామ్య సంస్థలుమద్దతుఉండడం సహజం ప్రజలు తుదిఅంగ నేస్తున్నారు ఉద్యమం విజయం పొందక తప్పదు సేనాపతి బాపట్, ఎస్ జి- గోరేలవంటి వారిపై జరిగిన దౌర్జన్యాలు నిరసింపదగినవి ప్రజలకష్టాలు వృథాపోవు నిర్ణయం దగ్గర పడింది సంప్రతింపులద్వారా భారతప్రభుత్వం యీ సమస్యా పరిష్కారానికి ఆఖరు సారి ప్రయత్నించాలి ఇప్పటికైనా పోర్చుగల్ ప్రభుత్వం ప్రజల కోర్కెను మన్నించి తెలివితో ప్రవర్తిస్తుందని ఆశిస్తున్నాను

లింబ్డిఅగ్ని ప్రమాదం

కాంగ్రెస్ అధ్యక్షుని పరితాపం

రాజకోట, మే 23

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యు ఎన్ ఢేబర్ లింబ్డివద్ద గోశాల మిల్లులో జరిగిన ఘోరమైన అగ్నిప్రమాదంలో ఉరణించినవారి కుటుంబాలకు సానుభూతి తెలుపుతూ సౌరాష్ట్ర ముఖ్యమంత్రికొక సందేశం పంపారు సౌరాష్ట్ర ప్రభుత్వము, గోశాలమిల్లుయాజమాన్యం వారుకలిసి మృతకార్మికుల స్మారకార్థం ఒక ప్రాథమిక పాఠశాల కట్టించడానికి 21 వేల బహుమతిచ్చారు

శుక్రవారంనాడు లింబ్డిలో జరిగిన అగ్నిప్రమాద వివరాలు పూర్తగా తెలిసినవే తిరిగి శనివారం సాయింత్రం కూడా ఆ మిల్లులో అగ్నిరాజుకుందగాయబడి ఆసుపత్రిలో చేర్చబడిన వారిలో మరి 6గురుకూడా చనిపోయినట్లు తెలుస్తున్నది సౌరాష్ట్ర ముఖ్యమంత్రి రసిక్‌లాల్ పరీఖ్ లింబ్డిలోనే మకాం చేశారు (యు పి-ఐ)

ఆయుర్వేదమే మన ప్రజలకు తగినది

మురార్జీ దేశాయ్ ఉద్ఘాటన

త్రివేంద్రం, మే 23

వైద్య విధానాల్లోఅల్లోపతి కారకు ఖర్చుపెడుతున్న మొత్తంలో వాల్లో వంతైనా ఆయుర్వేదంకోసం కేటాయిస్తే ఆయుర్వేదానికి నంబంధించిన అన్ని వాదోపవాదాలూ సమసి జాతీయాభివృద్ధి సాధ్యం నిరాక్షేపణీయంగా ప్రతిష్ఠాపింపబడగలదని బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెస్ 40వ సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు

వ్యక్తిగతంగా తనకు ప్రకృతి వైద్యంలో నమ్మకమున్నదని మురార్జీ అన్నారు అయినా భారత దేశంలోని ప్రజలకు వైద్యవిధానాలన్నింటి ఆయుర్వేదం ఎక్కువ ప్రయోజన కరమని భావిస్తున్నానన్ ఆయుర్వేదము పద్ధతి సిద్ధాంతాల కనుగుణమైనది కావడమే దీనికి కారణమని అయిన అన్నారు

(యు-పి-ఐ)

మౌలానా ఆజాద్

లండన్ వెడుతూ బొంబాయికి ఆగమనం

బొంబాయి మే 23

ఢిల్లీనుండి లండన్ వెళుతూ కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ శనివారం బొంబాయి వచ్చారు

విద్యామంత్రి బుధవారంనాడు ఉదయం బయలుదేరి బొంబాయినుండి నౌకలో లండన్ వెళుతారు.

బొంబాయి గవర్నరు శ్రీహరే కృష్ణమెహతాబ్ విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతమిచ్చి రాజభవన్‌కు తీసుకొనిపోయారు-

శ్రీ ఢేబర్

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు ఎన్ ఢేబర్ ఢిల్లీనుండి మహారాష్ట్రానికి వెళుతూ విమానంలో శనివారం ఉదయం వచ్చారు

శ్రీ ఢేబర్ తిరిగి సేలం బయలుదేరి మహారాష్ట్రానికి నాగపుర్‌కు తర్యటనకై వెళ్ళారు

నగరంలో ఉన్న కొద్దినతుయము లోను ఆయన స్వదేశీలీగ్ ద్వితీయ వార్షిక సర్వసభ్యసమావేశాన్ని ప్రారంభించారు

1957 ఎన్నికలు

భాషారాష్ట్రాల ప్రాతిపదికకో జరుగుతవా?

మద్రాస్, మే 23

వచ్చే ఎన్నికలు రాష్ట్రాల పునర్విభజన కమిషన్ నివేదికాంశాలను ఆధారపరచుకొని జరుగగలవని కాంగ్రెస్ మెంటు సభ్యుడు జి ఎస్ ఆల్టేకర్ అభిప్రాయాన్ని వెల్లడించారు

ఫజలీ కమిషన్ నివేదిక 1955 ఆగస్టు ఆఖరుకు అయిపోతుంది కావున ఆ నిష్పారసులకనుగుణంగా అని ప్రాంతీయపక్షాలు జనరల్ ఎన్నికలు జరిపించేందుకు ప్రభుత్వానికి తగు సావకాశం ఉండగలదని ఆయన అన్నారు (యు-పి ఐ)

స్విస్ పర్వతారోహకుడు

'హిమ శిఖరి' అను 22 వేల అడుగుల శిఖరాన్ని ఎక్కాడట

ఖాట్మండు, మే 23

హిమాలయా, శిఖరాలను ఎక్కుతున్న ఒక స్విస్ పర్వతారోహకుల జట్టులోని రేమాండ్ లాంబర్ట్ అను నాతడు 22 వేల అడుగుల ఎత్తుకగల 'హిమశిఖరి' (వైట్‌డోం) మే 14న ఎక్కినట్లు తెలియవచ్చింది లాంబర్ట్ మరిగల్లురు షెర్పాలతో యీ శిఖరం ఎక్కాడు ఆ శిఖరం నుండి ఎవరెస్టు, మకాలు, లోట్సు, గౌరీశంకర్ శిఖరాలను ఫొటో తీసుకున్నాడు

శిశువుకు నాగుపాము రక్షణ

జూనాగడ్, మే 23

ఒక పెద్దపాము మూతనంగా జన్మించిన శిశువుపై పడగ విప్పి అతనిని రక్షిస్తూ ఉండిపోయిన విచిత్రదృశ్యాన్ని పోలీసులు తిలకించారు

మూతనంగా జన్మించిన శిశువు ఏడుపు బయట పొరుగనేనివారికి వినపడి వారు వెళ్ళి చూడగా ఆ శిశువు తల్లి పక్కన ఒక నాగుపాము పడగ విప్పి అతనిని రక్షిస్తూ ఉండడం కనిపించింది వెంటనే వారు పోలీసులకు సమాచారమిచ్చారు పోలీసులు వచ్చి ఆ పామును పట్టుకొని అడవిలో వదిలివేశారు

అక్కడ ఎండతీవ్రంగా వున్నందున పడగ విప్పి గిర్నార్ శిఖరం వద్దగల మెట్లప్రక్కన ఆ శిశువును కాపాడుతున్న నాగుపాము కనిపించినది

రెండో ప్రణాళికకు ధనలోపం ఉండదు

కేంద్రార్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ విశ్వాసం

బెంగుళూరు, మే 23

'ఆరువేల కోట్ల విలువగల స్కీములతో తేలిన ద్వితీయ పంచవర్షప్రణాళికకు ధనం లభించక పోతుందనే అనుమానం వాటిలేదు అయినా గడ్డు దినాలే ముందున్నాయి ప్రస్తుతపరిస్థితిగాని ద్రవ్య నిలువ తీక స్థితిగాని రెండూ పొదుపుచేసే కొగలవు కొగా క్రొత్తపన్నులు విధించేందుకు ప్రజలు ప్రభుత్వము, పార్లమెంటులుమధ్య పరిస్థితుల అవగాహన అవ్యవసరం' అని కేంద్రార్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి దేశముఖ్ గత సాయింత్రం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు ఆయన తన మైసూరురాష్ట్ర పర్యటన ముగించుకున్నారు

ద్వితీయ ప్రణాళికనుగూర్చి శ్రీ దేశముఖ్ ఇంకా ఇలా అన్నారు

'మంచిట్లోనే యీ ప్రణాళిక పై అననుకూల వాతావరణం సృష్టించుకోడం జరుగుతుంది కాని స్వర్గాలు ఒలికిస్తానని చెప్పి అమలుజరిపే గొప్ప స్కీము కాదిది; అమలుపన్నని మారకుండా చేయడంకూడా సాధ్యంకాదు ప్రతియేడు జరిగినకృషి సమీక్షించుకొని విధానాలు మార్చులు అవసరమైతే చేసుకోవాలి మొదటి ప్రణాళికాంతానికి ప్రణాళికకు అవసరమైన ధనంలో 85 వంతుల ధనం ఖర్చుపుచుంది రెండో ప్రణాళికకు కేటాయింపయ్యే ధనంలో ఇలాగే పదిశాతం ఖర్చుకాక పోవచ్చు అయినప్పటికి మనం అభివృద్ధి సాధించగలము. శ్రీమాన్ రాజాజీ జోడాహరించిన అమరికా సహాయనిరాకరణ సూచనపై వాదోపవాదాలు పంచుకోడం మర్యాదాకరంకాదు. ఈ విషయం తేల్చవలసింది ప్రజలు సవంబరులోనో డిశంబరులోనో జరిగే భారతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశంలో యీ సమస్య చర్చిత రాగలదు విదేశీ సహాయం లేకుండా మనంతటమనం ముందుకు పోజాలమని నా వ్యక్తిగత అభిప్రాయం''

పాకిస్థాన్ తీర్చవలసిన ఋణం

శ్రీ దేశ్‌ముఖ్ దేశవిభజనవల్ల పాకిస్థాన్ ఇండియాకు ఇవ్వవలసిన ఋణాన్నిగూర్చి ప్రశ్నించిన విలేఖరులకు జవాబిస్తూ యింకా ఎంతఇవ్వాల్సింది తేల్చబడలేకన్నారు. అసలు దాదాపు 9 కోట్లు పాకిస్థాన్ ఇవ్వాల్సి ఉంటుంది గత అయిదేళ్ళుగా మాటుకోటియం అమల్లో ఉన్నందున ఎంత వస్తుందో తెలియదు పాకిస్థాన్ ఇండియా కొంతగడువు ఇవ్వాల్సి ఉంది. అవసరమైనప్పుడు ఆ మొత్తం ఇచ్చివేయడంలో ఇండియా వెనకాడదు అన్నారు స్టెర్లింగ్ నిల్వల విషయంలో మన పరిస్థితి స్థిమితంగానే ఉందని దేశముఖ్ తెలిపారు

(యు-పి-ఐ)

రైతుసంఘంనుండి రాజీనామాలు

కమ్యూనిస్టు వలుకుబడితగ్గుదల

మానకోట, మే 23

మహబూబ్‌నగర్ తాలూకా రైతునంఘ కార్యవర్గ సభ్యుడు, తాలూకా ఆంధ్రమహాసభ కార్యదర్శి అన గంజి సత్యనారాయణ (డోర్నకల్) తాను రెండు సంస్థలనుండి రాజీనామా ఇచ్చినట్లు స్పష్టపరిచారు

రైతునంఘ సాధారణసభ్యులు రంగారెడ్డి, కనకయ్యగార్లు (డోర్నకల్) కూడా రాజీనామా ఇచ్చినట్లు ప్రకటించారు

త్వరలో మరికొందరుకూడా రాజీనామా చేయనున్నట్లు తెలుస్తున్నది

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

తము 1906	హెడ్ఆఫీసు బొంబాయి
చందాల మొత్తము	రు 5,00,00,000
వసూలు చేయబడిన	రు 2,50,00,000
నియమించిన నిధి	రు 3,52,00,000

హైదరాబాదు బ్రాంచియందు సబ్సిడిఆఫీసు పోస్టులాకర్లు దొరుకును
విలాసము, 4 3 329 సుల్తాన్‌బజార్, మహారాజ్‌గంజ్
తంతి 4093

- రేవు స్థలములయందు బ్రాంచీలు -
బొంబాయి, కలకత్తా, గాంధిధామ్, [కచ్]
మద్రాస్, మరియు దేశములో పేరొందినస్థలముల యందు
-, విదేశబ్రాంచీలు -
లండన్ - 17 మోర్‌గేట్ లండన్ ఇ సి 2
ఎడెన్ - బెంజా, కమ్‌పాల, కరాచి, మొంబాస,
నైరోబి, ఒసాక, సింగపూర్, టోకియో

డైరెక్టర్లు
సర్ కోవాస్ జి. జహాంగీర్ బరోనెట్
జి బి యి కె సి వి యి- చైర్మెన్
మిస్టర్ అంబలాల్ శరభాయ్ | శ్రీ భగవాన్‌దాస్,
సర్ జోషెఫ్ కె. బి ఆ | చునిలాల్ మెహత
మిస్టర్ జిన్‌షా, కె దాజి | మిస్టర్ క్రిష్ణరాజ్,
,, రామ్‌నివాస్ | యమ్ డి థాకర్సి
రామ్‌నారాయణ్ | ,, ఏ డి షరాఫ్
,, మదన్‌రామ్‌నివాస్ మంగల్‌దాస్
జనరల్ మేనేజర్ మిస్టర్ డి ఆర్ థామ్
విదేశీ ఎక్స్‌ఛేంజి జనరల్ బ్యాంకింగ్ వ్యాపారములు నడుపబడును
అంగీకరింపబడిన కస్టడీర్లకు లెటర్స్ ఆఫ్ క్రెడిట్ తెలుపబడును
A A

జి. రఘునాథ్‌మల్
బ్యాంకు లిమిటెడ్.

హైదరాబాదు రాష్ట్రములో కెల్ల పురాతన సంస్థ
అన్నివిధముల బ్యాంకింగ్‌లో శ్రేష్ఠమైన సర్వీస్
సదుపాయము లిచ్చును
ప్రయాణ సదుపాయములకొఱకు, రైలు, ఓడ లేక
విమానముల మీద ప్రయాణము చేయుటకు మీకు
అన్ని ఏర్పాటులు చేయుటకు సంసిద్ధులు
ఆబిడ్ రోడ్, హైదరాబాదు.

వాణిజ్యవ్యాపారములు

గుబ్బాబుచ్చయ్యగారి
ఎకనేశు కమీషన్ ఏజంటు
(కర్దారుశేట్లు)

హైదరాబాద్ 23-5-1955

120 శేర్ల వల్లా ఇక్కడంతకి

పసుపు	160 0-0 195-0-0
తెనశ్శ	24-0-0 25-0 0
దొడ్డుబియ్యం	31 8 0 3 -0-0
నెంబర్లు	34 0 0 35-8-0
సాంబర్లు కొత్తవి	38 0 0 41-0-0
సాంబర్లు	43-0 0 43-0 0
మూకలు	17-0-0 22 0-0
గొట్టెబియ్యం	26-0-0 28-0-0
కందులు పెద్దవి	24 8 0 27-0-0
కందులు చిన్నవి	22 12 0 23-10-0
మినుములు	33 0 0 35-0 0
లంకలు	19-0 0 19-4-0
పెసలు	22 0-0 23 10-0
ఉలవలు	14 8 0 15 0 0
బెల్లం	23 0-0 28 0-0
తెల్లజొన్నలు	17-0-0 20-0-0
మిరపకాయలు	95-0-0 115 0 0
ఉల్లిగడ్డ కొత్తవి	6 0 0 7 8-0
చింతపండు	19-0-0 27-0-0
కుసుములు	21-0-0 23 0 0
తెల్లవవ్వులు	50 0-0 58 0-0
ఇలాతివలుకు చిన్నది (న 1కి)	32-8-0
బోధన్‌శక్కరి (నం॥ 1కి)	88 0-0
ఆముదాలు	25- -0
పెద్దకందవన్నె	34-0-0 35 0 0
చిన్నకందివన్నె	31-0 0 32-0-0
ఈనగవన్నె	28-8-0 29-0-0
తెనరవన్నె	37 0 0 38-0-0
మిడుపవన్నె	52-0-0 54-0-0
లంకపిండి	27-0-0

16 శేర్ల మణుము

ధనియాలు	6-8-0 7-8 0
మెంతులు	8 4 0
వోము	3-8-0 4-0-0

12 శేర్ల మణుము

అల్లం	8 0-0 9 0-0
యెల్లిగడ్డ	1 8 0 3 8-0
పల్కుసూనె	9-8-0

40 శేర్ల మణుము

నెయ్యి	80 0 0 95 0 0

హిందీ ప్రచార సంస్థల మధ్య వైరుధ్యంకూడదు

దక్షిణ భారత హిందీ ప్రచార సభ హైదరాబాద్ శాఖ సమావేశంలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్ మే 23

గతరాత్రి జరిగిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ హైదరాబాద్ శాఖ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి డా॥ బూర్గుల రామకృష్ణరావుగారు హిందీ ప్రచారకులు హిందీని వ్యాపి చేయాలనే ఆశయంతో హిందీయేతర ప్రాంత ప్రజలపై బలవంతాన హిందీని రుద్దే ప్రయత్నాలు చేసినట్లయితే తమ ప్రచారానికి భంగం వాటిల్లుకుందని గమనించాల్సి వస్తుందన్నారు దక్షిణ భారత హిందీ ప్రచారసభ హైదరాబాద్ శాఖ ఇంత వరకూ చేసిన కృషిని సమీక్షించుకొని నూతోత్సాహంతో సాధ్యమైనంత త్వరగా ప్రతిపాదక జాతీయ భాష పేర్చేట్లు కృషికి ఉద్యమించాలని ఆయన సూచించారు ఒకటికి మించి హిందీ ప్రచారసంస్థలున్నందువల్ల అవి శత్రుత్వం నెరపుకొనాలన్న సిద్ధాంతం ఎక్కడా లేదనీ హైదరాబాద్‌లో గల దక్షిణ భారత హిందీ ప్రచారసభా శాఖ హైదరాబాద్ రాజ్య హిందీ ప్రచారసభలు ఒకటికొకటి తోడుగా హిందీని అభివృద్ధికి తేవడంలో పనిచేయవచ్చునని ముఖ్యమంత్రి పేర్కొన్నారు ప్రజలు జాతీయ భాష ఆవశ్యకతను గుర్తిస్తున్నట్లు రామకృష్ణరావుగారు తెలిపారు హిందీ ప్రచార సంస్థలకు ప్రభుత్వం తగు ఆర్థికసహాయం కానిస్తున్నదనీ ప్రస్తుతం యేటా 15 వేలు ఇందుకు వెచ్చింప బడుతున్నాయనీ ముఖ్యమంత్రి అన్నారు స్వామీ రామానందతీర్థ సభకు అధ్యక్షతవహించారు

కార్యనిర్వాహక మంత్రి డా॥ మేల్కోటే మాట్లాడుతూ దక్షిణ భారత హిందీ ప్రచారసభ, హైదరాబాద్ రాజ్య హిందీ ప్రచారసభలు సహకరించి పని చేసి తన్ని హితం కావాలనికోరారు

దక్షిణ భారత హిందీ ప్రచారసభ హైదరాబాద్ శాఖ కార్యదర్శి శ్రీ వేదూరి ఆంజనేయ శర్మగారు తెలుగు కృషిని వివరిస్తూ ఏటా మూడు నాలుగు వేలమంది తమ పరీక్షలకు అభ్యర్థులుగా నిలుస్తున్నారనీ ఇక్కడ హైదరాబాద్ యూనిట్‌కే 871 పుస్తకాలుగల ఒక గ్రంథాలయం ఉన్నదనీ తెలిపారు జాతీయ భాష హిందీయా; హిందూస్థానీయా అన్న వివాదం సమసి దనీ గత నాలుగేళ్ళుగా సభా కార్యక్రమాలు నిస్తరించబడ్డాయనీ ఆయన అన్నారు

శ్రీ మోటూరి సత్యనారాయణ గారు హైదరాబాద్ శాఖకు స్వతంత్ర ప్రాతిపదికపై దక్షిణ భారత హిందీ ప్రచారసభ నిలుపబడిలేదని ప్రకటించారు తర్వాత హైదరాబాద్ శాఖకు జరిగిన ఎన్నికల్లో యీక్రింది వారు ఎన్నికయ్యారు

స్వామి రామానందతీర్థ (అధ్యక్షులు) డా॥ మేల్కోటే, డా॥ చెన్నారెడ్డి (ఉపాధ్యక్షులు), వి ఆంజనేయశర్మ (కార్యదర్శి), దేవీసింగ్ చౌహాన్, వి సత్యనారాయణరావు, ఎస్ ఆర్ దేశపాండే, ఆర్ ఎం జోషి, కె వి నర్సింగరావు, వి హనుమంతరావు, దండనగౌడ, వినాయకరావు ఘాటుంకర్, పండితసత్యేంద్రజీ, ప్రఫుల్లతాయి డా॥ అయ్యంగార్, పి రంగారావు, కె కె శ్రీనివాసాచార్య, రామకృష్ణ ధూత్, బంకట్‌లాల్ బద్రుకా, ఎం వి గౌతం (సభ్యులు)

(యు పి-బి)

పోలీస్‌చర్యజరపాలి

మిరాజ్ పౌరులతీర్మానం

మిరాజ్, మే 23

పోర్చుగీసు ప్రభుత్వంపై పోలీసు చర్య జరపవలసిందిగా కోరుతూ ఇక్కడ సమావేశమైన ప్రజలు గత సాయింత్రము ఒకతీర్మానంచేశారు పి ఎస్-పి తరఫున ఈ బహిరంగసభ జరిగింది

సత్యాగ్రహులపై పోర్చుగీసు అమానుష చర్యలపట్ల నిరసనకూడా తెలియజేయబడింది

ఢిల్లీలోని పోర్చుగీసు ప్రతినిధి

విదేశాంగ వ్యవహారాల మంత్రాంగపు పిలుపు

న్యూఢిల్లీ, మే 21

ఢిల్లీలోని పోర్చుగీస్ మంత్రికి భారత విదేశాంగ శాఖ కార్యదర్శి కేడోర అక్షేపణలేఖను పంపించాడు పోర్చుగీస్ మంత్రి ఇటీవల గోవాలో జరిగిన కాల్పుల సూర్చి దర్శియటకై విదేశాంగ వ్యవహారాలమంత్రాంగానికి పిలుపబడినదని తెలియచున్నది

ఈ శేషలోని అంశాలు రహస్యంగా ఉంచబడినవి భారత ప్రభుత్వం సత్యాగ్రహులపై జరుపబడిన కాల్పులను చాలా తీవ్రంగా తీసుకొంటున్నదని అయినా ఈ సమస్యా పరిష్కారాన్ని శాంతియుతంగా సాధించాలనే తన విధానాన్ని మార్చుకొనబోవడంలేదని స్పష్టం చేయబడుతున్నది

(యు-పి ఐ)

తమిళనాడులో కృత్రిమ వజ్రాల ఫ్యాక్టరీ

త్వరలో ఏర్పాటుకు స్కీము

మద్రాసు, మే 22

దేశములోకెల్ల ప్రప్రథమంగా కృత్రిమ వజ్రాల తయారు చేసే ఫ్యాక్టరీ ఒకటి త్వరలో సైకారా వద్ద యేర్పాటు చేయడానికి తలపెట్ట బడుతున్నది

ఒక స్విస్ సంస్థతో కలిసి ఏర్పాటు కానున్న యీ వజ్రాలఫ్యాక్టరీవాటాల్లో 51వంతు వాటాలు భారతీయులే భరిస్తారు ఈ స్కీమునకు బదులా మద్రాసు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయవచ్చు

భారత ప్రధానిగా ఆదివాసి

నెహ్రూ వాంఛ

హరిద్వార్, మే 21

ప్రధాని నెహ్రూ యిక్కడొక సమావేశంలో ప్రసంగిస్తూ ఒక ఆదివాసి లేక హరిజనుడు భారతప్రధాని కావడం చూడాలని ఉందన్నారు

కులవిధానంలో మార్పు రావలసిన అవసరాన్ని పేర్కొని, చాలకక్కువ కులంలో జన్మించినట్లు చెప్పబడేవారు కూడ ఉన్నత పదవులకు వెళ్ళినప్పుడే జన సమానత్వ ఆదర్శం నెరవేరుతుందన్నారు (జి ఐ-)

వ్యాపార మిషన్ అధిపతి ఆత్మహత్య

టోకియో, మే 22

భారతీయ సాంకేతిక మిషన్ అధికారి శ్రీ ఎస్ సి దే ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకొన్నారు

శ్రీ దే వయస్సు 45సంవత్సరాలు ఆయన వచ్చేసోమవారంనాడు జపాను నుండి ఇండియాకు బయలుదేరి రావలసివుంది

రేడియో

హైదరాబాదు

411 0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, మే 25

ఉ 6-50 *సుప్రభాత్ (రి), 6-55 కార్యక్రమ సమీక్ష, 7 00 (తె వా) 7-15 టి టి సీర, 7-45 అరికఫరవూఫ్ 8 00 (ఆం వా , 8 15 (హిం వా) 8-30 వి ఆర్ గంగాఖేడ్కర్, 8 45, అరికఫరవూఫ్ 9 00 *ప్రసారసమాప్తి

మ॥ 12-30 *గానకుంజరి (రి), 12-50 (తు వా) 1 00 వేణువు కారి కెస్ (రి), 1 10 జుగల్‌బందీ (రి) 1-30 పద్యాలు (రి),1-50(తె వా), 2-00 *ప్రసార సమాప్తి

సా॥ 5 30 *వి ఆర్ గంగాఖేడ్కర్, 5 45 అరికఫరవూఫ్, 6 00 కన్నడ కార్యక్రమం, 6 30 వాద్య సంగీత్ (రి), 6 40 స్థానిక ప్రకటనలు 6 45 గ్రామసీమ విశేష కార్యక్రమము ఒక గ్రామమునుండి రే) 7 00(తె వా) 7 15గ్రామసీమ వినోద కార్యక్రమము, (రెండవ భాగము)7-45(క వా),8 00 క్రీడలు, నాటిక రచన 'అజంతా', 8 30 ద్వితీయవంచవర్ష ప్రణాళికపై కేంద్ర ప్లానింగ్‌మంత్రి శ్రీ గుల్జారిలాల్ నందా ప్రసంగం (ఢిల్లీనుండి రే),8 50 వి ఆర్ గంగాఖేడ్కర్, 9 00 (ఆం వా), 9 15 (ఉ వా),'9 30 టి టి సీర, 10-30 *ప్రసార సమాప్తి

మంత్రికి జరిమానా

వీసెన్‌బర్గు, మే 23

పట్టుబడకుండ ఆర్థికమంత్రి హెన్ ట్రిట్టిమ్కర్ఫ్ చాలవేగంతో ప్రయాణం చేస్తున్నందుకు ఒక పోలీసువారు జరిమానా విధించారు



ఈద్ ముబారక్

నేడే 3-30 గంటలకు విడుదల

వికాస్ ప్రొడక్షన్స్ వారి

'సల్‌తనత్'

తా॥ శ్యాము, మహేష్ దేశాయ్

స్టేట్ పిక్చర్‌హౌస్

హైదరాబాదు

చిత్ర సికింద్రాబాదు

నేటిరాత్రి నేటిరాత్రి

మా పోషకులకు ఈద్ ముబారక్

"హూరె - అరబ్"

తారలు శశికళ, ప్రదీప్‌కుమార్, చిత్ర, గోప్, నజ్జా,

ప్యాలెస్ కమల్

హైదరాబాదు

మనోహర్ సికింద్రాబాదు

సిటిటాకీస్ రాయ్‌చూరు

Trupix ఎజియఫ్ డి రిలీజ్

త్వరలో వచ్చుచున్నది మీ అభిమాన థియేటరులో
20 సం॥ నుంచి ఆంధ్రుల ఆదరణ పొందిన ఈస్టిండియా వారి పంచరంగుల

"లవకుశ"

(సరిక్రొత్త కాపి)

క్రొత్త ఆకర్షణలతో నూతనముగా తయారైనది,
నేపథ్యసంగీతము కొత్త పంథా కూర్పు కొత్త గొంతుకల
శ్రావ్యములు

చమియా రిలీజ్.

విజయవంతమైన 50 వ రోజు.

...సారథి చిత్రం...

రోజులు మారాయి

(తెలుగు)

తారలు - నాగేశ్వర్రావు, పి యస్ ఆర్, రేలంగి, జానకి, హేమలత, అమ్మాజి.

దర్శకత్వం తాపిచాణక్య

రాజేశ్వర్ సికింద్రాబాద్ రాజరాజేశ్వరి వరంగల్.

నేడు 3 ఆటలు - 2-30, 6-15, 9-30 గం॥ వ

[Cima] ఆల్ ఇండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

8 వ సంయుక్త వారం నేటి రాత్రి 4 వ వారం

ప్యారడైజ్ సికింద్రాబాదు

అంజలి వారి అనార్కలి తెలుగు

రీగల్ హైదరాబాదు. నేడు 3 ఆటలు 2-30, 6-15, 9-30

మార్కండేయ వరంగల్. (పూర్ణ రిలీజ్)



10 వ మహత్తర వారం

ఇంత ప్రజారమ్యమైన చిత్రం, ఇదివరలో వెండి తెరమీద మీరెన్నడూ చూడ లేదు

ఫిలిమ్‌స్థాన్ వారి మ్యూజికల్ చిత్రము

"నాగిన్"



(గేవాకలర్ నృత్యములతో సొంపైన పాటలు)

తా॥ వైజయంతిమాల, ప్రదీప్‌కుమార్, జీవన్, ముబారక్, క్రిష్ణకుమారి.

దర్శకత్వం నందలాల్ జస్‌వంత్‌లాల్.

సంగీతము హేమంత కుమార్

దిల్ షాద్

హయిద్రాబాదు.

ఆటలు, సమయము,

3-15, 6-15, 9-30 గం॥

అడ్వాన్సు బుకింగ్

ఉ॥ 11 గం॥ నుండి 1 గంట వరకు

విదేశనౌకావ్యాపార సంస్థలకు హెచ్చరిక

సర్‌ఛార్జి బెదిరింపును గూర్చి కేంద్రమంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 21

జూన్ 1 వ తేదీనుండి తాము కలకత్తా రేవులో దింపేసరుకులపై 35 శాతం సర్‌చార్జి వసూలుచేస్తామని ఇటీవలగా బెదిరిస్తున్న విదేశీ నౌకావ్యాపార సంస్థలకు నేడు భారత వాణిజ్యపరిశ్రమలమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారిగట్టి హెచ్చరిక చేస్తూఒక వేళ ఆ సంస్థలు తమబెదిరింపుమనకార్య రూపంలోకి తెచ్చినట్లయితే భారత ప్రభుత్వం ఆసంస్థల నౌకలను భారత దేశపు రేవుపట్టణాలకే రాకుండా కట్టుదిట్టాలు చేయగలదని ప్రకటించారు

నేడుదిల్లీలో నలభానంఘంచర్చల్లో పాల్గొన్న శ్రీ కృష్ణమాచారి కలకత్తా రేవులో కార్మికులు పని ఆలస్యంచేస్తున్నందున విదేశీనౌకాసంస్థలు నష్టపడుతున్నాయంటూ సర్‌చార్జివసూలుచేస్తాకుంటున్నాయనీ ఈవసూలు చెడద ఇండియాలోనే కాదు బ్రిటన్‌లో కూడా ఉందనీ అయినా ఇటువంటి సర్‌చార్జి బెదిరింపు బ్రిటన్‌లోరాకేదనీ పేర్కొన్నారు

గత ఆరునెలల ప్రభుత్వ దినుసుతి విశాలానికి సలహానంఘం పూర్తి ఆమోదాన్ని తెలిపింది

ఈ జిప్టు ప్రత్తి దినుసుతినిగురించి కూడా శ్రీ కృష్ణమాచారి నేడుతెలిపారు ఇన్నాళ్ళు స్టెర్లింగ్ ప్రాంతం నుండి ఈజిప్టుకూడా అందులోదే-ప్రత్తి దినుసుతిఅంగీకరింపబడలేదు కాని దినుసుతిదారుల కోరికలనుగురించి కామర్స్‌శాఖ కార్యదర్శి వచ్చేవారం బొంబాయి వెళ్ళివివిధదినుసుతి సంస్థల వారితో చర్చించి ఈజిప్టునుండి ప్రత్తి దినుసుతి అనుమతించే అవకాశాలను పరిశీలిస్తారు అని ఆయన తెలిపారు ఉక్కుదినుసుతినిబంధనలు మాత్రంమారబోవని ఆయనస్పష్టపరిచారు

(యు పి ఐ)

రెండవగోవా విముక్తి సమ్మేళనం

ఈ వారాంతానికి కలకత్తాలో ఆశోకమెహతా అధ్యక్షతన

కలకత్తా, మే 23

ఈ మాసం కలకత్తాలో యీనెల 28, 29 తేదీల్లో జరిగే రెండవ గోవా విముక్తి సమ్మేళనానికి శ్రీ అశోక మెహతా అధ్యక్షత వహిస్తారు ఈ విషయాన్ని పీటర్ ఆల్వార్స్ తెలిపారు

ఇరివెంటి లక్ష్మణమూర్తి

మద్రాసు, మే 23

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ టి టి దేశ్‌ముఖ్ భార్య శ్రీమతి దుర్గాబాయితోపాటు రైలులో యీవేళ మద్రాసువచ్చారు ఆయన రేపు సుబ్బారావుపేట సంక్షేమ ప్రాజెక్టును, పొన్నూరి ఎన్ ఇ ఎస్ బ్లాకును బుధవారంనాడు దర్శిస్తారు 27 న వారు ఢిల్లీవెళ్ళిపోతారు

---

29 వ తేదీన ఘనవైద్యుని రాక!

కవిరాజ్ పండిత్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతులు ప్రపంచ ప్రఖ్యాత "నవరత్నకల్ప" కనిపెట్టిన వారు హైద్రాబాదుకు వచ్చుచున్నారు

విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, మద్రాస్, బెంగుళూరు, మైసూర్, కోయంబుత్తూర్, మధుర, తిరుచునాపల్లి, సేలం, ఉదకమండలం, కాలికట్, ఎర్నాకులం, కొట్టాయమ్‌నుండి వచ్చుచున్నారు

హయిద్రాబాదులో

మర్తి 29 వ తేదీన

తాజ్ మహల్‌హోటల్

కింగ్‌కోఠీరోడ్, ఫోన్ 5591

ఉ॥ 7-30 నుండి 12-30వరకు సా॥ 4-0 నుండి 7-30 వరకు వారిని కలుసుకొని సలహా పొందడం కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేయుదురు

"నవరత్నకల్ప, వాడండి

రవలు, రత్నములు, ముత్యము పగడము పచ్చ, గోమేధికము, నీలము, నీలమణి, వజ్రాలు, తొమ్మిది విలువగల రాళ్ళు కలిస్తాది

అన్నిరకములయిన స్వల్ప మరియు దీర్ఘవ్యాధులు పోవుటకు వాడండి సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఈ మందును ఉపయోగించండి

అన్ని క్యాంపులు అడ్రసులకు మరియు ఉచిత లిటరేచరుకు వ్రాయండి

మేనేజరు

నవరత్నకల్ప ఫార్మసి జలంధర్ (సిటీ)

ఇండియా గ్రామ్స్‌నవరత్న ఫోన్ 401

పద్మనాయక విద్యార్థివసతిగృహం

ప్రముఖుల విజ్ఞప్తి

హయిద్రాబాద్, మే 23

శ్రీయుతులు వెంకట మురళీమనోహరరావు, వెంకట నర్సింహారావు, ఎ వెంకటేశ్వరరావు కె మాధవరావు, గజేంద్రరావు, పి రాఘవరావు, కొన పల్లి కొండలరావు, కె లింగారావు, జి చొక్కారావు, జి జగన్నాథరావు ఉమాపతిరావుగారలు పద్మనాయకుల నుద్దేశించి దిగువవిజ్ఞప్తి వెలువరించినారు -

ప్రస్తుత కాలములోవిద్యార్జనకున్న ప్రాముఖ్యము సువిదితము కేవలముజీవనోపాధికొరకేగాక ఆర్థిక సాంఘిక, రాజకీయ రంగాలలో ముందంజవేసి సుస్థిర సంఘనిర్మాణము గావించుటకు విద్యార్జన మెంతయు అవసరమైయున్నది భారతదేశములోసర్వస్వతంత్ర ప్రజాస్వామ్య సంస్థదినమునుండి విద్యావ్యాపకమునకు ఇతోధిక దోహదము కలిగినది అయినా విద్యాభ్యాసానికి తగుసౌకర్యాలు అందరికి అందుబాటులోలేవు ప్రత్యేకంగా మనవారలకు ఒకవసతి గృహనిర్మాణముచేయవలెనను అభిప్రాయము చాలాకాలమునుండి యుండియుండెను కాని పలు కారణాలచేత అది ఇంతవరకు కార్యరూపముదాల్చలేదు కాలము మనకు కూల అవకాశాల కొదురుచూడకమహా త్వరితగతి పెడలిపోవుచుండును ఇక నిలంబన నష్టదాయకము

వసతి గృహనిర్మాణమువలన బీద తరగతి మధ్యతరగతికి చెందిన కుటుంబాల విద్యార్థులకు సహాయ సౌలభ్యములభించుటయేగాక,విద్యార్థి వసతిగృహమందు నివసించుటవలన, విద్యార్థులకు నడుపబడేవసతి, సహకార భోజన నిద్రాదులు అలవడును పరస్పర సహాయము సంఘీభావము, క్రమశిక్షణ, లక్ష్యసాధనకై కావలసిన తత్పరత, సహకార భావములు వారలలో పెంపొందిచుటకి వన్నె తెచ్చుటకాధ్యతాయుత పౌరులుగాతయారై,విశ్వవిద్యాలయమునుండి స్నాతకులై బయటికి వచ్చేవరకు నిత్యజీవితమునకు సర్వవిధముల సన్నద్ధులగుటకు ఒక సదవకాశము లభించగలదు విద్యార్థివ్యక్తిగత శీలము వృద్ధిజెందే అవస్థలో వసతి గృహములోనివసించుట కాలట్టి పరోక్షముగ, అట్టివిద్యార్థి నిత్యజీవితములో ప్రవేశించేవరకు తాను సంపూర్ణుడును, సమర్థుడు ఐన పౌరుడుగా తయారై యుండును మానసికవికాసమునకై గూడా గృహవసతి అనుజీవనము ఒక కూల వాతావరణమును కల్పించును ఇట్టి కారణాల దృష్ట్యా పద్మనాయక మహాశయులెల్లరుతమనిర్మాణాత్మకమైన పనియందు తోడ్పడి, విద్యావ్యాసంగానికి సహాయపడి మన్ముల కృతార్థుల చేయగలరని ఆశించుచున్నాము

కావున పద్మనాయక విద్యార్థి వసతిగృహ నిర్మాణమునకై ప్రతివ్యక్తి [వయస్సు విభేదములేకుండ] కనీసము ఒక రూపాయి [కల్దారు] కు తక్కువ గాకుండవసతిగృహనిర్మాణనిధికిచందా ఇచ్చి, కార్యకర్తల వద్దనుండి అచ్చు రసీదు పుచ్చుకోగలరని మనవి ఆర్థిక సౌష్ఠవముగలవారు యథోచితముగ ఎక్కువయిచ్చి రసీదుపొందవచ్చును

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్కు మే 23	
ప్రారంభము	34 02
ముగింపు	34 03

తేనెటీగలు

అక్రమసారాయమకం

ఆర్యా!

రెజిమెంటల్ బజార్, కూసిగూడా లబుతళ్ళ ఉండే కల్లు దుకాణాలను కొన్నాళ్ళక్రితం తీసివేసినందుకు ప్రజలు ఎంతో సంతోషించారు కాని ఇందు వెంట ప్రతిపీడ చివరన అక్రమ సారాయము అమ్మకం తయారైంది యీ అక్రమ సారాయం త్రాగి, ప్రజలు విచిత్రవ్యాధులకు గురౌతున్నారు ఈ వ్యాధులకు డాక్టర్లు మందులు లేవం టున్నారు కూడా ఎక్సయిజు ఇన్సెక్టర్లు కొన్ని దుకాణాలమీద దాడిచేసి కూడా ఇన్పెక్టరుఅక్రమసారాయం అమ్మకాన్ని అరికట్టలేకపోతున్నారు కూసిగూడాలోని సాంఘిక కార్యకర్త శ్రీ రాములింగం అనునాతడు యీ దొంగసారా పాత్రలను అయటపెట్టి అమ్మకాన్ని రద్దుపరచడానికి ప్రయత్నిస్తున్నాడు- కాని అతనిపైకొందరు దౌర్జన్యంకూడా జరిపారు ఈదౌర్జన్య కారకులను పోలీసులు పట్టుకొనేప్రయత్నాలు చేయలేదు పోలీసుల యీ వైముఖ్యవలన అక్రమ సారాయం అమ్మకం ప్రోత్సహింపబడుతున్నట్లే అవుతున్నది అందువలన ప్రజారోగ్య పరిముఖ్యందృష్ట్యాపోలీసులు అక్రమ సారాయం అమ్ముకొన్న వారిని పట్టుకోడంలో సాంఘిక కార్యకర్తలకు తోడ్పడవలసిందని కోరుతున్నాము-

తప్పన్నవారిని దండిస్తేనేకాదు యీ సమస్య పరిష్కారంకాదు

రెజిమెంటల్ బజార్, ఇట్లు

సికింద్రాబాద్- బి ఎస్. నరసింగరావు

సంయుక్త కార్యదర్శి, కె వార్డు

పి-ఎస్-పి

చిత్రసమీక్ష

జాగృతి

విద్యార్థుల మనస్తత్వానికి అనుగుణమైన విజ్ఞానాన్ని ఉపయోగించి ఉపాధ్యాయులు వారిని అల్లరిచిల్లర పనులనుండి మరల్చి జాతీయ దృక్పథంతో పురోగమింప జేయడానికి సలుపవలసిన కృషి ఆవశ్యకతను చక్కగా చిత్రించిన ఉత్తమచిత్రం జాగృతి. పిల్లల వీక్షణిగి మారిన విద్యాబోధనా పద్ధతి నవనరించిన ఉపాధ్యాయుడు ఆభిభట్టాచార్య నటనస్ఫూర్తి [illegible] రంగా ఉంది శక్తి చౌదరి, అజయ ముఖర్జీ పాత్రలను నిర్వహించిన పిల్లలు కూడా మంచి భవిష్యత్తు కలవనిపించారు [illegible] హాస్యపాత్రలు, హాస్యరసం కూర్చిన సంగీతము ప్రేక్షకులను ఉత్తేజపరుస్తాయి

ఆదివారం ఉదయం దీపక్ మహల్‌లో జాగృతిచిత్రం ప్రివ్యూ నన్ను యిమంత్రి జాగా॥ చెన్నారెడ్డి, పి సి సి కార్యదర్శి ఎస్ చెన్నారెడ్డి హైద్రాబాద్ మేయర్ మహబూబ్ఖాన్, పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

నేటి రాత్రి నేటి రాత్రి

వి. యస్. పి. పిక్చర్సు వారి

'అడ బిడ్డ' తెలుగు

తారాగణం రేలంగి, జోగారావు, రమణారెడ్డి, అమర్‌నాథ్, రాంచన్, పుష్పలత, హేమలత, అమ్మాజీ

సాగర్ హయిద్రాబాదు. ప్యారమౌంటు సికింద్రాబాదు

చౌదరి వరంగల్

(Trupix)

మా పోషకులందరికి ఈద్ ముబారక్.

నేడే 3-30 గం॥ గొప్ప విడుదల.

యమ్.పి.ఫిలిమ్స్ వారి ఘనమైనకానుక

'సన్ ఆఫ్ అలిబాబ'

(రెండు గేవాకలర్ నృత్యములు)

తా॥ చిత్ర, మహీపాల్ చంద్రశేఖర్, మంజు, షమ్మి, చౌదరి, ముమ్‌తాజ్, రాజకపూర్

జమ్‌షుద్ మహల్ హయిద్రాబాదు

Trupix శ్యామ్‌సుందర్ ఫిక్చర్ రిలీజ్

ఈద్ ముబారక్

నేడే 3-30 గం॥ గొప్ప విడుదల.

ఫిల్మిస్థాన్ వారి 'అనార్కలి'

తారాగణం బినారాయ్, ప్రదీప్‌కుమార్, ముబారక్.

సంగీతము - సి. రామచంద్ర.

అశోక్ టాకీస్ — హయిద్రాబాదు.

శ్రీ నివాస్ పిక్చర్సు రిలీజ్

(Trupix)

మా పోషకులందరికి ఈద్ ముబారక్



గ్యాన్ ముఖర్జి వారి 'సర్దార్'

తా॥ అశోక్‌కుమార్, బినారాయ్, నిగార్, తివారి, మిశ్రా, మురాద్

సంగీతము — జగ్‌మోహన్

నిర్మాతదర్శకుడు - గ్యాన్ ముఖర్జి

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల.

కర్ణాటక ఫిలిమ్ రిలీజ్.

నేడే 3-15 గం॥ గొప్ప విడుదల.

ఫిల్మిస్థాన్‌వారు భాలిపోరులకు ఈ చిత్రమును సమర్పించుటకు గర్వించుచున్నారు.



ఇంతమృదువైనది భావ ప్రేరితమైన చిత్రం ఇదివరలో వెండి తెరమీద చూపబడలేదు.

ఫిల్మిస్థాన్ వారి ఘనమైన కానుక

జాగృతి

తా॥ అభిభట్టాచార్య, బిపిగుప్త, రతన్‌కుమార్, రాజ్‌కుమార్.

దర్శకత్వం — సత్యజిత్‌బోస్.

సంగీతము - హేమంతకుమార్

దీపక్ మహల్

హైద్రాబాద్.

నేడు 3 ఆటలు 3-15, 6-15, 9-30 గం॥

అడ్వాన్సు బుకింగ్ ఉదయము 11 గం॥ నుండి సా॥ 1 గం॥ వరకు

ఈద్ ముబారక్ నేడే 3-30 గం॥ గొప్ప విడుదల

నేడే 3-30 గంటలకు గొప్ప విడుదల.

భూకంపంవలె - భయంకరమయినది.

ఆలువలె - విస్మయము పొందించునది

ప్రేమలో - దేదీప్యమానమయినది

తస్వీరిస్తాన్‌వారి

"నఖాబ్"

తారలు మధుబాల, షమ్మికపూర్, ఆషామథుర్, అజిత్, హీరాలాల్, మారుతి

దర్శకత్వం లేఖ్‌రాజ్.

సంగీతము గోవిందరాయ్

రోజు 3 ఆటలు 3-30, 6-30 9-30 గం॥

రాయల్ హయిద్రాబాదు — మినర్వా సికింద్రాబాదు — క్రిష్ణ హయిద్రాబాదు

చిత్రలేఖ- బిదరు, తిరణదాజ్-గుల్బర్గా

హీరా ఫిలిమ్స్ వారి

"చాందినిచౌక్"

తా॥ మీనాకుమారి, శేఖరు, ఆగా, కుమారి, సుందరు.

జియ రహత్

హయిద్రాబాదు

ఫిరోజ్, పర్వీన్ రాయల్, భిడ్ చంద్రశాంత్, రాయ్‌చూరు రమేశ్, నిజామాబాదు

EDITED PRINTED AND PUBLISHED BY N. NAROTHAM REDDY M.A. FOR THE GOLCONDA PUBLICATIONS LTD. AT GOLCONDA PRESS SECUNDERABAD.